



# సంపంగివలపు

రాత్రి రెండో ఆటకు వెళ్ళిఉండడాన శర్మకు ఉదయం బాగా పొద్దెక్కేదాకా తెలివి రాలేదు — గదిలో సామాన్లు సర్దుతూన్న వెంకన్న ఏదో వస్తువు నేలను పడవేసి చప్పుడు చేసి ఉండడాన్నకాని, లేకుంటే శర్మ మరీ ఆలస్యంగా లేచి వుండేవాడు.

కళ్లు నులుముకుని టేబిల్ మీద గడియారం వైపు చూడకుండానే టూత్ బ్రష్ నోట్లో పెట్టుకుని బాత్ రూమ్‌కు నడిచాడు శర్మ. తిరిగి వచ్చేసరికి టేబిల్ మీద కాఫీ పెట్టి ఉంది. గడియారాన్ని అతని వైపునకు తిప్పాడు వెంకన్న — దానిని చూడనట్లు నటిస్తూ కాఫీ త్రాగాడు శర్మ. వెంకన్న సత్యాగ్రహుల కోవలోనివాడు. సత్యాగ్రహానికి ప్రతిక్రియ సత్యాగ్రహంలోనే ఉంటుందని కష్టపడి తెలుసుకున్నాడు శర్మ.

"బాబుగారు ఆఫీసుకు సెలవు పెట్టారని తెలీదండి — లేకపోతే నేను ఆలస్యంగానే లేద్దును" అన్నాడు వెంకన్న.

"సెలవు పెట్టానని నీతో చెప్పానా?" అన్నాడు శర్మ.

వెంకన్న నిశ్శబ్దంగా గడియారం మరో 180 డిగ్రీలు త్రిప్పి శర్మ కళ్ళముందుకు పెట్టాడు. శర్మ లోలోపల నవ్వుకుని, "రాత్రి రెండో ఆటకు వెళ్ళాన్లే" అన్నాడు.

"నేనూ వెళ్ళానండి" అన్నాడు వెంకన్న.

శర్మ సిగరెట్ వెలిగించి, నిశ్శబ్దంగా ఊదుకున్నాడు. వెంకన్న త్వరత్వరగా సర్దుబాటులు పూర్తి చేస్తున్నాడు.

హఠాత్తుగా శర్మ దృష్టి గదిలో ఉన్న ఫోటోలమీద పడింది.

"ఆ ఫోటో బాగుచేయించలేదుగదూ?" అన్నాడు శర్మ ఒక్కసారి శక్తి తెచ్చుకున్నట్లు.

చేస్తూన్న పని పూర్తిచేసి, వెంకన్న గదిలోకి వచ్చి ఆ పటంవంక చూస్తూ, "మరిచిపోయాను బాబూ — రేపు చేయిస్తాను" అన్నాడు.

"ఆ అద్దం తీసి క్రొత్తది వేయించాలి —" అన్నాడు మూర్తి — సిగరెట్ పూర్తిచేసి, "నువ్వు అన్నీ మరిచిపోతున్నావు మరీ—"

వెంకన్న ఒకసారి తలగోక్కుని, "అవును బాబూ — నిన్న తమకోసం ఎవరో వచ్చారు. రాత్రిదాకా మీరు రాలేదు — గంటున్నందాకా కూర్చుని వెళ్ళిపోయారు" అన్నాడు వెంకన్న.

"ఎవరూ?" అన్నాడు శర్మ బట్టలు వేసుకుంటూ.

"పేరు చెప్పలేదండి — ఆ కుర్చీలో కూర్చోమన్నాను. గంట పైగానే కూర్చుని వెళ్ళిపోయారు" అన్నాడు వెంకన్న.

"ఇంతకూ, ఆ వచ్చినవారు ఆడో మగో కూడా తెల్పలేదే" అన్నాడు శర్మ.

చిన్న నవ్వు నవ్వి, "అమ్మగారే" అన్నాడు వెంకన్న.

తేలు కుట్టినట్లు ఆగి, "ఎవరూ?" అన్నాడు శర్మ అప్రయత్నంగా.

"ఇరవై ఏళ్ళు ఉంటాయి బాబూ.... బంగారు బొమ్మలాగ ఉన్నారు.... తెలిసిన వారే ననుకుంటాను. కట్టుకున్న బట్టలూ అవీ చాలా పెద్ద ఎత్తులో వున్నాయండి."

"గంటా కూర్చోబెట్టి ఎవరో కూడా కనుక్కోలేదు — ఇప్పుడు."

మధ్యన తోసుకువస్తూ, "ఎంత అడిగినా, 'నీకు తెలీదులే' అనడం తప్ప ఏమీ చెప్పలేదు, బాబూ .... అదీగాక —" చిన్న నవ్వుతో వెంకన్న ఆగాడు.

"ఊఁ....చెప్పు" అన్నాడు శర్మ.

"ఆవిడను చూస్తూ మాట్లాడ్డం కుదరటం లేదు బాబూ..." అన్నాడు వెంకన్న.

శర్మ నవ్వుతూనే, "కొంప మునిగిపోవ్— అలాంటప్పుడు నాతో చెప్పకుండా వచ్చి కబురు చెప్పవూ?...పోనీ, మళ్ళీ వస్తారా అని అడిగావా?" అన్నాడు.

"అడిగానండి—" అన్నాడు వెంకన్న.

"ఊఁ...."

"రానన్నారు—"

కుర్చీలో కూలబడ్డాడు శర్మ.

"నువ్వు లాభం లేదు వెంకన్నా—ఆ వచ్చినవాళ్ళు ఎవరో తెలీదు. ఎందుకో తెలీదు, ఎంచేత మళ్ళా రారో తెలీదు. ఈ వింత వ్యవహారం...."

"మహా చక్కటి అమ్మాయి కూడా నండి."

"అదే మరీ బాధ—"

నిశ్శబ్దంగా జోళ్ళు కట్టుకుంటూ ఆలోచనలో పడిపోయాడు శర్మ.

"రాత్రి నేను సినిమా కెళ్ళానండి."

నవ్వుతూ, "అలా?" అన్నాడు శర్మ.

"అందులో ఓ అమ్మాయి ఉందండి—అ స్నానం దాన్సులు చేస్తూ, ఏడుస్తూ...."

"గాడ్....ఆ అమ్మాయి పేరు నీల.... నటించినది ప్రఖ్యాత నటి మల్లిక...."

"అలాగండి!.... మసలివాళ్ళకి వస్తే ఎందుకు బాబూ...."

"సరే...."

"అదేనండి — కానీ, ఆ అమ్మాయిలాగే ఉన్నారండి నిన్న వచ్చిన ఆమె—"

"అదా సంగతి ఇంతసేపూ అది చెప్ప కుండా చంపావ్!"

మైకం వదిలి, మరేదో జ్ఞాపకం వచ్చింది శర్మకు. రాత్రి....మల్లిక....నీల....

నిన్న ఇక్కడికి వచ్చిన అమ్మాయి....

"మరిచిపోయాను బాబూ.......ఆ ఫోటో రాత్రి సినిమా అమ్మాయిదాండి!....నా 'జా అడుగుదామనుకుంటూ నేను మరిచిపోతున్నాను."

"మాను వెంకన్నా—ఈ ఫోటోలో వున్న అమ్మాయికీ, నిన్న ఇక్కడికి వచ్చిన అమ్మాయికీ పోలిక ఏమైనా వుందా?—బాగా చూసి చెప్పు."

ఆత్రంగా అడిగాడు శర్మ. వెంకన్న ఒక సారి కళ్ళు చికిలించి చూసి "ఉందండి—ఉందనే చెప్పాలి బాబూ—" అన్నాడు.

"అదే ఒక్కటుంటే—సరిగా చెప్పలేవ్.... కళ్ళు చిట్లించి జాగ్రత్తగా చూడు" అన్నాడు కొట్టించి శర్మ.

"అయితే, ఉంది బాబూ.......అచ్చం ఆ ఫోటోలో వారూ, నిన్న వచ్చినవారూ ఒక్కటేనండి—రాత్రి—"

"సరేలే—రాత్రిమాట రాత్రికి వదిలేయ్."

నీరసంగా అని కుర్చీలో కూలబడ్డాడు శర్మ. "అయితే, నిన్ననువచ్చినామె చాలా చిదరికంలో ఉన్నట్టు కనిపించిందా?" అన్నాడు.

ఈసారి వెంకన్న నవ్వి—"నేను చూడ నంత గొప్ప బట్టలు వేసుకున్నారని చెప్పేను కాదు బాబూ!" అన్నాడు.

"నీకేం తెలుసులే!" అనుకున్నాడు శర్మ.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా ఊరుకున్నాక "కాలేజీకి వెళ్ళదలచుకుంటే టైమ్ అయింది బాబూ!" అన్నాడు వెంకన్న.

"వెళ్ళదలచుకోలేదులే—లీవ్ లెటర్ ఇస్తాను—ప్రిన్సిపాల్ కు ఇచ్చిరా" అన్నాడు శర్మ.

త్వరగా లెటర్ రాయడం ముగించాడు శర్మ....ఉన్నది ఒక్కటే లెక్చరు—అదీ లాస్ట్ అవర్. అధమం విద్యార్థులైనా తను సెలవు పెట్టినందుకు సంతోషించకపోరు. "అడిగితే జ్వరం వచ్చిందని చెప్పు" అన్నాడు వెంకన్నతో. వెంకన్న వెళ్ళిపోయాడు.

నిశ్శబ్దంగా వున్నాయి రెండు గదులూ. నెయ్యి కంఠాలతో ఆ నిశ్శబ్దం అతన్ని ప్రశ్నించి బాధించసాగింది.

నిన్న సాయంత్రం వచ్చింది లతేనా?

లత....లత....

తన జీవితాన్ని తన కోసమున్న లత....

నిన్న సినిమా చూస్తున్నంతసేపు లతను మర్చిపోలేదు—ఆ మల్లికనూ తన లతనూ ఎక్కడా భేదం ఉన్నట్టే అనిపించలేదు తనకు. జరిగిపోయిన కాలంగా, గడచిపోయిన వత్సరాలూ, మరిచిపోలేనిదై వచ్చిన స్మృతులూ... అన్నీ మరొక్కసారి తనకి వచ్చినట్లనిపించింది తనకు. అయితే, తెరమీద కనిపిస్తోన్న నీల నీలగా నటించిన మల్లిక ది—తన మనస్సులో మెదలుతోన్న వ్యక్తి తన లత.... మనిషి.

అయితే, ఆ మనిషికీ ఈ మనిషి నీడకూ వున్న వ్యత్యాసం తన మనోవ్యథను ఏవిధంగానూ తగ్గించలేకపోయింది—ఎక్కడో ఆ రెండింటికీ చెప్పలేని పోలిక—ఆమే, ఈమే ఒక్కటే ననిపించేటంత పోలిక—

తలవంచుకున్నాడు శర్మ. నిన్న తాను సినిమాకు పోకుంటే ఎంత బాగుండును! మనసంతా గందరగోళం చేసింది మల్లిక....నీల.... ఇప్పుడు—లత.

ఎదురుగా వున్న ఫోటో వైపు చూశాడు. అదే లత ఫోటో. దుమ్ము కొట్టుకుపోయింది!

త్వరగా లేచి ఆ పటాన్ని తీసి శుభ్రం చేసి యథాస్థానంలో కూర్చున్నాడు శర్మ.

నిన్నను—లత—ఇక్కడ!

అవును—అదే నిజం. బలవత్తరమైన కోర్కె తన కాశ్చర్యంగా వుంది.

ఆమె కూర్చున్న కుర్చీ వైపు చూశాడు. అందులో ఏమీ లేదు. ఉన్న దుమ్ము కూడా వెంకన్న దులిపేశాడు.

* * *

చదువుకునే రోజుల్లో తనకూ ఎన్నో అభ్యుదయ భావాలు వుండేవి—ముఖ్యంగా స్త్రీల ప్రాబల్యం....ముఖ్యంగా వేశ్యా సమస్య మీద అతనికి నిశ్చితమైన భావం ఉండేది. వృత్తిలో పడబోయే వాళ్ళను రక్షించి యువకులు పెళ్ళిచేసుకోవాలని తన వుద్దేశం.

ఆ రోజుల్లో నే తనకు లతతో పరిచయం అయింది—అన్నయ్య పెళ్ళికి తను ఇంటికి వెళుతోంటే తనతో బాటే సానివాళ్ళు రైల్లో ఎక్కారు. దిగేదాకా లతమీద నే వున్నాయి తన కళ్ళు—అంత చెడిపోయినట్టుగా కనిపించ లేదు. తనకు వున్న సౌందర్యపిపాసా, అభ్యుదయ భావాలూ—రెండూ ఆమెలో పవిత్రతను పొందడానికి అవకాశం కనిపించింది తనకు. ఏదో వెర్రి ఆవేశంలో పడిపోయాడు తను—అదింకా సంస్కరణాభిలాష కాదనీ, లత సౌందర్యం తననూ దివానాని చేసిందనీ అంతరాంతరాలలో తనకూ తెలుసును. కానీ నిజానికి చక్కటి నైపుణ్యంగా సంస్కరణ పనికివచ్చింది. దాన్నే వుపయోగించుకోవాలనుకున్నాడు తను.


వాళ్ళింతా ఆ ఇంటికే పెళ్ళిలో మేళానికి వస్తున్నారని తెలియడంతో ఎగిరి గంతు వేసింది శర్మ మనసు. ఒకసారి లతతో మాట్లాడితే.......

ఆ రాత్రి ఆమె నాట్యం చేసింది. అందరూ మెచ్చుకున్నారు. పెళ్ళికొడుకు తమ్ముడు కావడాన ఆమె దృష్టిలోకి వెళ్ళడం చాలా కష్టం కాలేదు తనకు. ఆమె మాటలాడే తీరూ, న్రమతా చూసి మరీ ముగ్ధుడైపోయాడు తను. పన్నెండు గంటలదాకా కనిపెట్టుకుని వుండి ఆమెను తోటలోకి తీసికెళ్ళాడు.

"ఎంత చక్కగా నాట్యం చేశావు!" అన్నాడు—అందుకే ఆమె నిక్కచ్చిగా పలికినట్టు.

"అలాగా!" అంది పొడిగా ఆమె.

ఆ వుదాసీనత తనను ముందరి పోనివ్వలేదు. తను పిలవగానే వచ్చిన మనిషి, తనతో దగ్గరకి రానివ్వ లేదు—సానివాళ్ళ పిల.



[illegible]

—ఫోటో: శ్రీ ఎస్. నటరాజన్

ఆ రాత్రి విశ్వప్రయత్నం చేశాడు తను—ఎలాగైనా లతను తన గదిలోకి తీసుకుని వెళ్ళాలని. అయితే, నిజంగానే చెడని పిల్ల లత—ఆ నిజం బయటపడడంతప్ప మరేమీ జరగలేదు.

అప్పుడు చెప్పేడు శర్మ తన ఉద్దేశం. ఆవేశంగా, తన అభిప్రాయాలను గురించి ఒక ఉపన్యాసం ఇచ్చి, "నిన్ను పెళ్ళి చేసుకుంటాను—నాతో వచ్చెయ్" అని ముగించాడు.

"నేను రాను—నిద్ర వస్తోంది—వెళ్ళిపొండి" అని, లత వెళ్ళిపోయింది. ఆ క్షణంలో ఆమె మీద శర్మకు ఉన్న గౌరవం ఇనుమడించింది. గౌరవనీయులైన సంసారుల పిల్లలు కూడా, అంత ఓ పిడికిలి లొంగకుండా ఉండరని తనకు తెలుసు—కాని లత....

తనకు నిద్రపట్టలేదు—యూనివర్శిటీ ఫస్ట్ రావాల్సిన తనకు సెకండ్ క్లాస్ వచ్చింది—అయినా, లతను వదలాలని అనిపించలేదు. ఆమె ఇల్లు కనుక్కొని ప్రతిరోజూ వెళ్ళేవాడు. స్నేహితులందరూ బుద్ధి చెప్పగా—"మీకేం తెలుసు?" అన్నాడు. ప్రొఫెసరు నెమ్మదిగా చెప్పబోతే, వాళ్ళను వారించాడు. తనకు కావలసింది లత....

ఇప్పుడంతా తెలుసుకుంటే, ఆమె దేహం మీద తనకు ఉన్న మోహమే అన్ని వెర్రి తలలు వేయించిందని స్పష్టంగా కనిపిస్తుంది—కాని, ప్రణయ వ్యవహారాలలో హాస్యదృష్టి లోపం అంతటా ఉంటుంది.

లతకూ తనమీద అభిమానం ఉందని శర్మకు తెలుసును. తన దబ్బుకోసం తన గదికి కాని లత, తనతో మాటలాడడానికి తోటలోకి వచ్చింది—ఎందుకనో తనకు తెలుసు. ఆ అభిమానాన్ని అనుదినమూ అభివృద్ధి చేసుకుని, ఒకనాడు దానిని లేవదీసుకుని పోయి, ఎక్కడో చల్లగా పెళ్ళి చేసుకుని కాలం గడపడం శర్మ ప్లాను.

ప్రణాళికను శర్మ చాలా జాగ్రత్తగా అమలు జరిపాడనే చెప్పాలి—వెయ్యి ఒట్లు వేయించుకుని ఒకనాడు లత అతనితో లేచిపోవడానికి అంగీకరించింది. తను దగ్గర ఉన్నవి మొత్తం రెండు వందల రూపాయలు; లత నగలతో వచ్చేసింది.

మద్రాసులో అజ్ఞాతులుగా ఉంటూ, ఉద్యోగం వెతుక్కోవడం శర్మ ప్రణాళికలో రెండో భాగం. లత ఈలోపునే పెళ్ళి చేసుకోవాలన్నది. కాని, ఉద్యోగస్థుడయ్యాకనే పెళ్ళి జరగాలన్నాడు శర్మ. అతన్ని శంకించడానికి పెద్ద కారణాలేమీ కనిపించలేదు లతకు.

అక్కడ ఒక హోటల్లో బస చేసి, ఉద్యోగంకోసం, ఇంటికోసం, ప్రయత్నించసాగాడు. రెండుచోట్లా నోవేకెన్సీ బోర్డులే ఎదురయ్యాయి. ఇవన్నీ తన ప్రణాళికలో లేకపోవడాన్ని, కొంచెం కోపం రాసాగింది తనకు. అయితే, లతను చూడ్డంతో ఈ శ్రమ అంతా ఒక్కసారి మాయం అయిపోయినట్లు అనిపించేది.

ఉద్యోగం దొరకలేదు తనకు—ఉన్న అర్థద్రవ్యం ఎవరికి కావాలి? క్రమంగా లత మీద తనకు ఉన్న వ్యామోహమూ తగ్గసాగింది. ఆమె తనకు లొంగిపోయాక, తాను గౌరవించవలసింది కాని, భయపడవలసింది కాని ఇంకేమీ లేదని అనిపించింది శర్మకు. అయితే, చాలా కాలం ఆ భావం బయటికి రానియ్యకుండానే కాపాడుకున్నాడు. కొత్తలో ఏ మాటలను వింటూ ఆనందించాడో నాటికే లతతో ఆ నేరము కావలసిన నటన రోజురోజుకూ హెచ్చిపోతూన్నది. తాను తొందరపడ్డానని నిత్యం దేహంగా తెలుసుకోసాగాడు. లత మెడలో రెండు తులాల గొలుసూ, తన జేబులో ఆయిదు వందల రూపాయలూ మాత్రం మిగిలాయి.

అయితే, తన మార్పును లతకు తెలిసూచించలేకపోయాడు. తన ఉదాసీనతను ఆమె క్షమించినకొద్దీ, ఆమెతో తన జీవితం అసంభవం అనే విషయం మరీ బాధాకరం కాసాగింది శర్మకు—ఆ పరిస్థితుల్లో రక్షించ

దానికి వచ్చినట్లు తొందరపడ్డాడు ఆ హోటల్లోనే — తారకం.

తారకం సినిమా ప్రొడ్యూసరుగా చలామణీ అవుతున్నాడు. తనకు తెలుసును — అతను బోగస్ ప్రొడ్యూసరని. ఏదో ఊరనించి వచ్చిన దానులో నుకొంపెటి కొన్నాళ్ళు ఉండి డబ్బు ఖర్చయ్యాక తారకం వాళ్ళ ప్రయత్నాన్ని ఆపి తనకు తెలుసును.


తారకం నెమ్మదిగా లతతో పరిచయం చేసుకోసాగాడు. మొదట తన కది చాలా బాధాకరంగా నూ, కోపంగా నూ ఉంది. క్రమంగా విజాన్ని కళ్ళు తెరచి చూసి, అన్యాయంగానైనా లతనించి తప్పించుకోడానికి తారకం పనికొస్తాడని గ్రహించి, శర్మ నేటుమార్చాడు. అంతరాంతరాలలో తనకు లత ఉద్దేశం తెలుసు — సినిమాలలో ఏ ఎక్స్‌ట్రా వేషం వేసి అయినా తనకు సాయం చెయ్యాలని ఆమె అనుకొంటూందని. అయితే, వాళ్ళ పరిచయం బాగా అభివృద్ధి అవనిచ్చి ఒక్కసారి ఆమె చేసిన మోసానికి ఆనహ్యించుకుని వెళ్ళిపోతే, తనకు భారం వదులుతుంది — అదీ శర్మ ఎత్తు.

ఈ ప్రణాళికను కూడా శర్మ చాలా విజయవంతంగానే అమలుపరచగలిగాడు. రెండు నెలల తరువాత తన గదికి క్రొత్త మనుషులు ఇద్దరు ముగ్గురు తిరుగుతూ రాసాగారు. అప్పటిదాకా లత తనతో ఈ విషయాలు చెటికని చెప్పలేదు. తాను వచ్చి హోటలులో కూర్చుని తన గదినుంచి చూస్తే, అన్నీ తెలిసేవి. లత తనలో ఎవరితోనూ వ్యాపారం తప్ప ఇతర విషయాలు మాట్లాడదని తనకు తెలుసును — కాని ... కాని —

ఆమె తన దగ్గిర ఆ విషయాలను దాచడం, శర్మ చేతిలోని బలవత్తరమైన నిరూపణగా ఉండిపోయింది. జరగాల్సినవన్నీ యథావిధిగా జర్గాక ఒకనాడు శర్మ మనస్సులో కూడ గట్టుకున్న విషాన్ని వెళ్ళగక్కాడు — ఆమె తన దృష్టితో ఎంతో దిగజారిపోయిందన్నాడు. కోళ్ళ ఎన్నటికీ పోళ్ళనన్న తన ఉద్దేశాన్ని గట్టిగా వెలిబుచ్చి, తనదారి తనది, ఆమెదారి ఆమెది — అన్నాడు.

లత ఎక్కువ మాటలాడలేదు కాని, తాను చేసింది చాలా అన్యాయం అన్నది.... వాళ్ళందరూ వ్యాపారీత్యా వచ్చినా, తనకు సహాయం చేసేందుకే ఏదైనా పని దొరుకుతుందని ప్రయత్నిస్తున్నానని అంది.... కాని .... కాని........

ఆనాడే తను మెయిలు ఎక్కాడు. ఆ హోటలులో విశ్రాంతిగా సామానుల రొమ్ముతో లతను వదిలి.... రెండు రూపాయలు గులుసుమాత్రం



# ఖద్యోత లీలలు

—ఫోటో: శ్రీ ఎస్. నటరాజన్

మిగిలిపోయింది ఆ మెదగ్గర. పెద్ద అఘాతంలోనించి వెలి వచ్చినంత తేలికగా ఫీలవుతూ తాను బయలుదేరాడు వెంక్కి —

అదే తను లతను చివరిసారి చూడడం కూడా. వెంక్కి వచ్చినందుకు అన్న చాలా సంతోషించాడు — కొద్దికాలంలో తనకు కాలేజీలో లెక్చరర్ పోస్ట్ దొరికింది.

కాని, తాను చేసిన దెంత అన్యాయమో శర్మ ఎప్పుడూ మరిచిపోలేదు. లోకంతో అబద్దాలాడవచ్చును — లతతో ఆడవచ్చును — కాని, తన మనస్సును తాను మోసగించుకోవడం కష్టం. ఆ నిజం కాలం గడిచినకొద్దీ మరీ బాధాకరం కాసాగింది.... చివరికి, తాను ఎంత నేరం చేశాడో గ్రహించేసరికి రెండు నెలలు కూడా గడవలేదు. తాత్కాలిక మానసిక దౌర్బల్యానికి తాను లొబడిపోయి తనను నమ్ముకుని వెలికివచ్చిన లతకు అన్యాయం చేసిన విషయం రోజురోజూ ఇనుపముళ్ళు మల్లే మనసును గుచ్చుకోసాగింది.

చివరికి నిర్ణయానికి వచ్చాడు శర్మ — లతను ఎలాగైనా వెనక్కి తెచ్చుకోవాలని. ఒక ఉత్తరం రాస్తూ అందులో తన పొరపాటు ఒప్పుకొని వెంటనే వచ్చివేయమంటూనని

(మిగతా 62 వ పేజీలో)